శనివారం 12 అక్టోబరు 2024

ఈ-పేపర్ తెలుగు డైలీ

# ఇయ్యాల్టి NEWS

Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/



చెడు ఎంత శక్తివంతంగా కనిపిస్తున్నా...

మంచే చివరికి విజయం సాధిస్తుంది...

ఇదే దసరా పండుగ మనకు గుర్తుచేస్తుంది..

అడ్డంకులను అధిగమించే శక్తి..

ధర్మ మార్గాన్ని అనుసరించే ధైర్యం...

మీకు ఆ దుర్గాదేవి ప్రసాదించాలని కోరుకుంటూ..

'ఇయ్యాల్టి న్యూస్' పాఠకులకు, ప్రకటన కర్తలకు దసరా శుభాకాంక్షలు

మీ... RRR... మీడియా...






తెలంగాణ గ్రూప్-3 అభ్యర్థులకు బిగ్ అప్‌డేట్..

2లో



ఈ వయసులోనే ఇలా ఉన్నారంటే, ఆ వయసులో..?

3లో



క్లాస్ రూమ్‌లో పిల్లలతో.... ఈ టీచర్ ఏం చేయించు కుందంటే....?

3లో



ఇది యుద్ధాల యుగం కాదు.. దౌత్యానికి ప్రాధాన్యమివ్వాలి..: ప్రధాని మోదీ

3లో

# పేద విద్యార్థులు చదివే స్కూళ్లపై సోయి లేదు

## బీఆర్ఎస్‌కు 33 జిల్లాల్లో పార్టీ కార్యాలయాలు



- సమీకృత గురుకుల పాఠశాలకు శంకుస్థాపన..
- విద్య, ఆరోగ్య ప్రమాణాలు మెరుగుపడేందుకు సర్కార్ కృషి..
- కుల, మతాలకు అతీతంగా ముందుకెళ్తున్నామన్న సీఎం రేవంత్‌రెడ్డి

**ఇయ్యాల్టి న్యూస్, రంగారెడ్డి, అక్టోబర్ 11:** విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించటం తమ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. ఈ దిశలో తాము గద్దెనెక్కగానే చర్యలు చేపట్టినట్టు తెలిపారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా కొందుర్గులో యంగ్ ఇండియా సమీకృత గురుకుల పాఠశాలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ప్రజాప్రతినిధులతో కలిసి సీఎం భూమిపూజ చేశారు. కులాలకు అతీతంగా అందరూ ఒకే చోటా చదువుకోవాలనే మహోన్నత ఆశయంతో ప్రభుత్వం సమీకృత గురుకులాలకు శ్రీకారం చుట్టినట్టు ముఖ్యమంత్రి వివరించారు. 28చోట్ల ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భవనాలకు శంకుస్థాపనలు చేసినట్టు వివరించారు. ఇదే సమయంలో గత ప్రభుత్వంపై విమర్శలు సంధించిన సీఎం బీఆర్ఎస్? సర్కార్ 5 వేల ప్రభుత్వ పాఠశాలలను మూసివేసిందన్నారు. ఈ కారణంగా గ్రామీణ ప్రాంత విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారని చెప్పారు. కేసీఆర్ గురుకుల పాఠశాలలకు ఎక్కడా సరైన భవనాలు నిర్మించలేదని అన్నారు. పేద విద్యార్థులు చదువుకునే బడులు, హాస్టళ్లు, గురుకుల పాఠశాలలను పట్టించుకోలేదని, బీఆర్ఎస్‌కు మాత్రం 33 జిల్లాల్లో పార్టీ కార్యాలయాలు నిర్మించుకున్నారని

మిగతా.. 2లో

# తెలంగాణలో సమగ్ర కులగణన

## రాష్ట్ర సర్కార్ జీవో జారీ



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, అక్టోబర్ 11: సమగ్ర కులగణన కు తెలంగాణ అసెంబ్లీ ఇప్పటికే ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రవేశపెట్టిన ఈ తీర్మానానికి శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. అయితే, తాజాగా.. ఈ సమగ్ర కులగణన విషయంలో ప్రభుత్వం మరో కీలక ముందడుగు వేసింది. కులగణనకు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చేయనున్నట్లు జీవో జారీ చేసింది. సర్వే బాధ్యతను ప్రణాళికశాఖకు అప్రగిస్తూ సీఎస్ శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు. 60 రోజుల్లో సర్వే పూర్తి చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. కాగా, రాష్ట్రంలోని ప్రజలందరి వాస్తవ స్థితిగతులు, వారి వివరాలను శాస్త్రీయంగా సేకరించేందుకు, ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ అవకాశాల ప్రణాళికలను రూపొందించడానికి వీలుగా ఈ కులగణనను చేపట్టనున్నారు.



# ఇందిరమ్మ ఇళ్ల కమిటీ ఏర్పాటు...

## జీవో విడుదల చేసిన సర్కార్

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, అక్టోబర్ 11: తెలంగాణ సర్కార్ మరో ఎన్నికల హామీని నెరవేర్చే దిశగా అడుగులు వేస్తోంది. కాంగ్రెస్ ఎన్నికల ఆరు గ్యారంటీల హామీల్లో ప్రధానమైనది ఇందిరమ్మ ఇళ్ళు . పేదలకు ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులపై సీఎం రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇళ్ళ లబ్దిదారులను గుర్తించేందుకు ఇందిరమ్మ ఇళ్ల కమిటీలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. దీనికి సంబంధించిన జీవోను ప్రభుత్వం శుక్రవారం విడుదల చేసింది. గ్రామపంచాయితీల్లో, మున్సిపల్ వార్డు స్థాయిల్లో ఈ కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్టు తెలంగాణ ప్రభుత్వం జీవోలో పేర్కొంది. గ్రామస్థాయిల్లో సర్పంచ్ లేద ప్రత్యేక అధికారి చైర్ పర్సన్ ఉండగా.. మున్సిపాలిటీ స్థాయిల్లో కౌన్సిలర్ లేదా కార్పొరేటర్ చైర్ పర్సన్ గా ఉండనున్నారు. ఇక ఇందిరమ్మ ఇళ్ల కమిటీ కన్వీనర్ కన్వీనర్ గా పంచాయితీ కార్యదర్శి, వార్డ్ ఆఫీసర్ ఉంటారు. అలాగే కమిటీలో ఇద్దరు ఎస్ హెచ్జీ సభ్యులు, ముగ్గురు స్థానికులు ఉండనున్నారు. కాగా ఈ కమిటీలు శనివారం నాటికి ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్లకు ఉత్తర్వులు అందాయి. కమిటీల కోసం పేర్లు పంపాలని ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లను ప్రభుత్వం ఆదేశించింది. ఈ కమిటీలు ఇందిరమ్మ ఇళ్ల అర్హులకు అవగాహన కల్పించడంతోపాటు, అనుమానాలు నివృత్తి చేస్తారు.

# టీడీపీ రూట్లోనే బీఆర్ఎస్..

## వాళ్ల విధానాన్ని పార్టీ ఆఫీసులో అమలు చేస్తున్న కేసీఆర్




ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, అక్టోబర్ 11: తొమ్మిదేళ్లు అధికారంలో ఉన్న పార్టీకి పెద్దగా ప్రియారిటి ఇవ్వని బీఆర్ఎస్ ఇప్పుడు పార్టీలో సమూల మార్పుల దిశగా అడుగులేస్తుంది. అధికారంలో ఉన్నప్పుడు ప్రభుత్వమే పార్టీని ప్రభుత్వం అంటూ.. అడపాదడపా మినహా పెద్దగా తెలంగాణ భవన్‌లో హడావుడి ఉండేది కాదు. ఇప్పుడు ఒక పూర్తి ప్రణాళిక బద్ధంగా ముందుకెళ్లాలని కేసీఆర్ నిర్ణయించారు. పార్టీ నిర్మాణం, కార్యాలయ కార్యకలాపాల విషయంలో తెలుగుదేశం పార్టీ ఇప్పటికీ చాలా సిస్టమేటిక్ గా ఉంటుంది. అధికారంలో ఉన్న లేకపోయినా తెలుగుదేశం పార్టీ క్రమశిక్షణ విధానం గురించి అన్ని పార్టీల నేతలు మాట్లాడుకుంటారు. ఇప్పుడు కేసీఆర్ కూడా గతంలో రెండు దశాబ్దాల పాటు తెలుగుదేశం పార్టీలో కీలక నేతగా, ఎన్టీఆర్ ట్రస్ట్ మెంబర్‌గా, తెలుగుదేశం పార్టీ కార్యాలయ బాధ్యులుగా పని చేసిన రావుల చంద్రశేఖర్‌ని ప్రస్తుతం తెలంగాణ భవన్ ఇన్చార్జిగా నియమించారు. తెలుగుదేశం పార్టీలో నేతల ప్రెస్ మీట్లకు ముందు ఎలాగైతే పార్టీ నుంచి కొంత సమాచారం అందిస్తారు. ఇప్పుడు అలాంటి ప్రాక్టీస్ మొదలుపెట్టారు. నిత్యం ఎవరో ఒక నేత తెలంగాణ భవన్‌లో అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టారు. ప్రజలకు సంబంధించిన అంశాలపై రోజు కనీసం రెండు మూడు ప్రెస్ మీట్ అయినా ఉంటున్నాయి. వచ్చిపోయే కార్యకర్తలకు, మీడియా సిబ్బందికి ప్రత్యేకంగా భోజనాలు కూడా ఏర్పాటు చేయించారు. పార్టీ కార్యకర్తల మెంబర్‌షిప్‌తో పాటు వచ్చే ఇన్సూరెన్స్ కోసం ప్రత్యేక విభాగం, పబ్లిక్ రిలేషన్స్– సోషల్ మీడియా కోసం మరొక వింగ్, రోజువారి కార్యకలాపాల కోసం మరికొంతమందిని ప్రత్యేకంగా నియమించారు. వీటితోపాటు త్వరలోనే కార్యకర్తలకు శిక్షణ తరగతులు కూడా ప్రారంభిస్తున్నట్లుగా సమాచారం. వీలైనన్ని సార్లు వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఉన్న కేటీఆర్ తెలంగాణ భవన్‌లోనే అందుబాటులో ఉంటున్నారు. మాజీ మంత్రులు కూడా తమ జిల్లాలకు నియోజకవర్గాలకు సంబంధించిన కార్యకర్తలతో తెలంగాణ భవన్‌లో సమావేశాలు ఏర్పాటు చేసుకుంటున్నారు. ఇక వీటితోపాటు రుణమాఫీ అందని రైతుల వివరాలు సేకరించడానికి మరో స్పెషల్ సెల్, హైడ్రా బాధితుల కోసం ప్రత్యేక లీగల్‌సెల్, సోషల్ మీడియా ప్రతినిధులను అరెస్టు చేస్తే వారికి వెంటనే న్యాయ సాయం అందించడానికి మరి కొంతమంది ఇలా తెలంగాణ భవన్ ను ఫుల్ బిజీ చేశారు కేసీఆర్.

# కేసీఆర్ సారుకు... ఈడీ షాక్..



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, అక్టోబర్ 11: బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌కు ఈడీ షాక్ ఇచ్చింది. గత ప్రభుత్వ హయాంలో జరిగిన జీఎస్టీ స్కామ్‌పై ఈడీ కేసు నమోదు చేసింది. జీఎస్టీ చెల్లింపుల్లో 46 కోట్ల మేర అవకతవకలు జరిగినట్లు ఈడీ గుర్తించింది. ఇప్పటికే దీనిపై హైదరాబాద్ సీసీఎస్‌లో పోలీసులు కేసు నమోదు చేశారు. మాజీ సీఎస్ నేతృత్వంలో జీఎస్టీ స్కామ్ జరిగినట్లు నిర్ధారించిన ఈడీ అనర్హులకు జీఎస్టీ రీపేమెంట్ చేసినట్లు గుర్తించింది. తెలంగాణ ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీగా సోమేశ్ కుమార్ బాధ్యతలు నిర్వహిస్తున్న తరుణంలో జీఎస్‌టీ ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ చెల్లింపుల లావాదేవీల్లో దాదాపు రూ.1000 కోట్ల స్కాం చేశారని ఆరోపణలొచ్చాయి. ఓ సంస్థ, ముగ్గురు వ్యక్తులతో కలిసి ఈ స్కాం చేసినట్లు ప్రధాన ఆరోపణ. దీనిపై హైదరాబాద్ పోలీసులు క్రిమినల్ కేసు కూడా నమోదు చేశారు. వాణిజ్య పన్నుల జాయింట్ కమిషనర్ కె. రవికుమార్ పోలీసు డిటెక్టివ్ విభాగానికి ఫిర్యాదు చేయగా.. ఆ ఫిర్యాదు మేరకు వాణిజ్య పన్నుల శాఖ అదనపు కమిషనర్, డిప్యూటీ కమిషనర్ ఎస్వీ కాశీ విశ్వేశ్వరరావు, ఎ. శివ రామ ప్రసాద్‌పై కూడా కేసు నమోదు చేశారు. ఇదిలా ఉంటే కేసీఆర్‌పై 'ఈడీ కేసు నమోదు చేసిందం'టూ 3 నెలల క్రితమే బీజేపీ ఎంపీ రఘునందనరావు సంచలన వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్‌తో పాటు హరీశ్ రావుకు కూడా ముందుంది ముసళ్ల పండగ అంటూ అప్పట్లో ఆయన చేసిన కామెంట్స్ హాట్ టాపిక్ అయ్యాయి. అయితే రఘునందనావు చేసిన వ్యాఖ్యలు గొర్రెల పంపిణీ పథకంలో జరిగిన అవకతవకలపై కాగా.. ఇప్పుడు కేసీఆర్‌పై కేసు నమోదైనది మాత్రం జీఎస్టీ స్కాంలో కావడం విశేషం.

# సవతి సోదరుడే....రతన్ టాటా వారసుడయ్యాడు..?



ఇయ్యాల్టి న్యూస్, మహారాష్ట్ర, అక్టోబర్ 11: పారిశ్రామికవేత్త, టాటా గ్రూప్స్ గౌరవ చైర్మన్ రతన్ టాటా మృతితో ఆయన వ్యాపార సామ్రాజ్యానికి వారసులెవరన్నదానికి తెరపడింది. సవతి సోదరుడైన నోయెల్ టాటా నే రతన్ టాటాకు వారసుడిగా నియమితులయ్యారు. టాటా ట్రస్ట్ చైర్మన్‌గా నోయెల్‌ను ఎంపిక చేస్తూ బోర్డు నిర్ణయం తీసుకుంది. ఇకపై రతన్ సామ్రాజ్యాన్ని నోయెలే ముందుండి నడిపించనున్నారు. ఈ నేపథ్యంలో ఆయన గురించి కొన్ని ఆసక్తికర విషయాలు మీకోసం.

రతన్ టాటాకు నోయెల్ టాటా వరుసకు సోదరుడు అవుతారు. రతన్ టాటా తల్లిదండ్రులు నావల్ టాటా, సూని టాటా. వీరు 1940లో విడిపోయారు. ఆ తర్వాత నావల్ టాటా.. సిమోన్‌ను వివాహం చేసుకున్నారు. వీరికి పుట్టిన కుమారుడే నోయెల్ టాటా. ఆయన 1957 లో జన్మించాడు. ససెక్స్ విశ్వవిద్యాలయం నుంచి బ్యాచిలర్ డిగ్రీని అందుకున్నాడు. ఐఎన్ఎస్ ఈఏడీ లో ఇంటర్నేషనల్ ఎగ్జిక్యూటివ్ ప్రోగ్రామ్ ని కూడా పూర్తి చేశాడు. నోయెల్ టాటా.. టాటా సన్స్‌లో అతిపెద్ద వాటాదారు అయిన పల్లోంజి మిస్త్రీ కుమార్తె ఆలూ మిస్త్రీని వివాహం చేసుకున్నాడు. వీరికి ముగ్గురు పిల్లలు.. మయా టాటా, నెవిల్లే టాటా, లీ టాటా ఉన్నారు. వీరు కూడా టాటా సంస్థలో పలు హోదాల్లో బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఇన నోయెల్ టాటాకు టాటా గ్రూప్‌తో 40 సంవత్సరాలుగా అనుబంధం ఉంది. కంపెనీలోని బోర్డుల్లో వివిధ హోదాల్లో పని చేశారు. ట్రెంట్, టాటా ఫైనాన్షియల్ లిమిటెడ్, వోల్టాస్, టాటా ఇన్వెస్ట్‌మెంట్ కార్పొరేషన్‌లకు ఆయన చైర్మన్‌గా ఉన్నారు. టాటా స్టీల్ అండ్ టైటాన్ కంపెనీ లిమిటెడ్ వైస్ ప్రెసిడెంట్‌గా.. సర్ రతన్ టాటా ట్రస్ట్, సర్ దొరాబ్జీ టాటా ట్రస్ట్ బోర్డుల్లో ట్రస్టీగా ఉన్నారు. టాటా ఇంటర్నేషనల్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా ఆగస్ట్ 2010 నుంచి నవంబర్ 2021 సేవలందించారు. ఆయన పదవీకాలంలో కంపెనీ టర్నోవర్‌ను 500 మిలియన్ డాలర్ల నుంచి 3వేల బిలియన్లకు పెంచారు. ఇక టాటా గ్రూప్‌ను హోల్డింగ్ కంపెనీ టాటా సన్స్ నిర్వహిస్తోంది. అందులో టాటా కుటుంబంతో అనుబంధం ఉన్న ఐదు ట్రస్టులు ఉన్నాయి. ఇందులో కీలకమైనవి రెండు. అది సర్ దొరాబ్జీ టాటా ట్రస్ట్. మరొకటి సర్ రతన్ టాటా ట్రస్ట్. టాటా సన్స్‌లో ఈ రెండింటికి ఎక్కువగా వాటాలున్నాయి. ఈ రెండు ట్రస్టులకు కంపెనీలో దాదాపు 52 శాతం వాటా ఉన్నది. ఐదు ట్రస్ట్‌లకు కలిపి టాటా గ్రూప్ హోల్డింగ్స్ కంపెనీలో మొత్తం 67శాతం వాటా ఉన్నది. రతన్ టాటా చనిపోయే వరకు టాటా గ్రూప్స్ గౌరవ చైర్మన్‌గా కొనసాగారు. అయితే, రతన్ టాటా మరణంతో సంస్థను ఎవరు నడిపిస్తారా అన్న ప్రశ్నలు తలెత్తాయి. ఆ సమయంలో నోయెల్ ముగ్గురు పల్లల పేర్లు వినిపించాయి. రతన్ టాటా సామ్రాజ్యానికి వారసులు వీరే అంటూ కథనాలు వెలువడ్డాయి. అయితే, చివరికి నోయెల్ టాటాకే పగ్గాలు అప్పగిస్తూ బోర్డు సభ్యులు నిర్ణయం తీసుకున్నారు. దీంతో సర్ దొరాబ్జీ టాటా ట్రస్ట్‌కు 11వ చైర్మన్‌గా.. సర్ రతన్ టాటా ట్రస్ట్‌కు ఆరో చైర్మన్‌గా నోయెల్ టాటా నియమితులవడం విశేషం.

# నిరుద్యోగులకు గుడ్ న్యూస్

## ఆరోగ్యశాఖలో మరో 371 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్




ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, అక్టోబర్ 11: వైద్య ఆరోగ్య శాఖలో 371 పోస్టుల భర్తీకి మెడికల్ రిక్రూట్?మెంట్ బోర్డ్ నోటిఫికేషన్ విడుదల చేసింది. గత నెలలో విడుదల చేసిన ఫార్మాసిస్ట్, నర్సింగ్ ఆఫీసర్ పోస్టుల భర్తీ నోటిఫికేషన్?కు అనుబంధంగా ఈ నోటిఫికేషన్ విడుదల చేసినట్టు పేర్కొంది. గత నెలలో 2050 నర్సింగ్ పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చిన బోర్డ్, తాజాగా మరో 272 పోస్టులను జతచేసింది. దీనితో మొత్తం భర్తీ చేయనున్న నర్సింగ్ ఆఫీసర్ పోస్టులు 2322 కు చేరాయి. మరోవైపు 633 ఫార్మాసిస్ట్ పోస్టులకు అదనంగా మరో 99 పోస్టులు భర్తీకి నోటిఫికేషన్ ఇచ్చింది. దీనితో మొత్తం పోస్టుల సంఖ్య 732కి చేరింది. ఈ నెల 14 లోపు నర్సింగ్ ఆఫీసర్ పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపిన బోర్డ్, నవంబర్ 17 న కంప్యూటర్ విధానంలో పరీక్ష నిర్వహించనున్నట్టు స్పష్టం చేసింది. ఇక ఫార్మాసిస్ట్ పోస్టులకు సంబంధించి ఈ నెల 21 వరకు దరఖాస్తులు స్వీకరించి నవంబర్ 30 న పరీక్ష నిర్వహిస్తామని ప్రకటించింది.

# ప్రెసిడెంట్‌గా చెబుతున్నా...

## బీఆర్ఎస్‌తో పొత్తుపై జి.కిషన్ రెడ్డి ఏమన్నాడంటే...?



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, అక్టోబర్ 11:మూసీ పరివాహక ప్రాంతాల్లో ఎవరూ ధనవంతులు లేరని పేద ప్రజల ఇళ్లను కూల్చే ముందు వాళ్లతో చర్చించి ఒప్పించిన తర్వాతే ముందుకు వెళ్లాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. డ్రైనేజీ వ్యవస్థ అంతా మూసీలోనే కలుస్తోందని దానికి ప్రత్యామ్నయం లేకుండా మూసీ సుందరీకరణ ఎలా సాధ్యమవుతుందని ఆయన ప్రశ్నించారు. రాష్ట్ర, జాతీయ రాజకీయాలపై ఆయన మీడియాతో చిట్?చాట్ నిర్వహించారు. మూసీ సుందరీకరణ కోసం రూ.లక్షా యాభై వేల కోట్ల ఖర్చు అవుతుందన్న ప్రభుత్వం ఆ నిధులను ఎక్కడి నుంచి సమీకరిస్తుందో చెప్పాలని కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. కాంగ్రెస్ హయాంలోనే మూసీ పరివాహక ప్రాంతాల్లో నిర్మాణాలు వెలిశాయని 40ఏళు ్లగా అక్కడ నివాసం ఉంటున్న వాళ్లకు ప్రభుత్వమే అన్ని వసతులు కల్పించాలని కిషన్ రెడ్డి అన్నారు. మరోవైపు కూల్చివేతల విషయంలో హైడ్రా తొందరపాటు నిర్ణయాలు తీసుకోవడం తగదన్నారు. సామాన్యుల ఇళ్లను కూల్చివేస్తే బ్యాంకు రుణాలు ఎవరు చెల్లిస్తారని కిషన్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో రాబోయే రోజుల్లో బీఆర్ఎస్‌తో బీజేపీ పొత్తు వార్తలను ఆయన ఖండించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ రెండు పార్టీల మధ్య పొత్తు ఉండదని కిషన్ రెడ్డి పునరుద్ఘాటించారు.

హైదరాబాద్, రాజన్న సిరిసిల్ల, మహబూబ్ నగర్, జనరల్

ఈ-పేపర్ తెలుగు డైలీ

ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/

శనివారం 12 అక్టోబరు 2024



## రుణమాఫీ చేస్తాం కానీ అంతవరకు మాత్రమే..: మంత్రి పొన్నం



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్ , అక్టోబర్ 11: రైతులు పంటలకోసం తీసుకున్న రుణాలు మాత్రమే మాఫీ అవుతాయని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. రెండు లక్షలకు పైన రుణం తీసుకున్న రైతులు కూడా ప్రభుత్వం మాఫీ చేస్తుంది కానీ.. పైన రుణం రైతులు చెల్లించాలన్నారు. రుణమాఫీ విషయంలో రాష్ట్ర వ్యాప్తంగా రెండు బ్యాంకులలో సమస్యలు ఉన్నాయన్నారు. రుణమాఫీ విషయంలో ప్రతిపక్షాలు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. రైతులు పంటలకోసం తీసుకున్న రుణాలు మాత్రమే మాఫీ అవుతాయన్నారు. గ్రామాలలో ఉన్న బీఆర్ఎస్ వాళ్లకు ఎంత రుణం మాఫీ అయిందో లెక్కలు తీయాలని ఆగ్రహం వ్యక్తం చేశాఉ. వచ్చే సంవత్సరం జూన్ నెల వరకు అన్ని హంగులతో పాఠశాలను పూర్తి చేస్తామన్నారు.

## పేద విద్యార్థులు చదివే స్కూళ్లపై సోయి లేదు

(మొదటి పేజీ తరువాయి)


ధ్వజమెత్తారు. బడుగు,బలహీన వర్గాలు ప్రశ్నిస్తారనే విద్యావ్యవస్థను నాటి సర్కార్ నిర్వీర్యం చేసిందని ఆరోపించారు.

ఒక్కో పాఠశాలను 25 ఎకరాల్లో రూ.150 కోట్ల వ్యయం : వందల కోట్లు ఖర్చు చేసి ప్రగతిభవన్, ఫామ్‌హౌజ్‌లు కట్టుకున్నారన్న ఆయన, పేద విద్యార్థులు చదివే ప్రభుత్వ స్కూళ్లను మాత్రం పట్టించుకోలేదని దుయ్యబట్టారు. రెసిడెన్సియల్ పాఠశాలల ఏర్పాటు ఆలోచన మాజీ ప్రధాని పీవీ నరసింహారావుదన్న రేవంత్, గురుకులాల్లో చదివిన చాలామంది ఐఏఎస్‌లు, ఏపీఎస్‌లు అయినట్టు గుర్తుచేశారు. పదేళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల సమస్యలను ఒక్కొక్కటి పరిష్కరిస్తున్నామని సీఎం తెలిపారు. అందుకే గురుకులాలకు సరైన భవనాలు, మౌలిక వసతులు కల్పించే ఉద్దేశంతో ఒక్కో పాఠశాలను 25 ఎకరాల్లో రూ.150 కోట్ల వ్యయంతో నిర్మించనున్నట్టు ముఖ్యమంత్రి వివరించారు.

## చండీ హెూమంలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ దంపతులు



ఇయ్యాల్టి న్యూస్, ఏపీ, అక్టోబర్ 11: దేవీ శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం న్యూ నల్లకుంట మదర్ డైరీ పార్క్ లో బి.రవి కృష్ణశాస్త్రి, రాజేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహా చండీ హెూమం పూజా కార్యక్రమంలో పాల్గొన్న అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, మాజీ కార్పొరేటర్ కాలేరు పద్మ దంపతులు .



అంబర్ పేట నియోజకవర్గం గోల్నాక డివిజన్ జైస్వాల్ గార్డెన్ మైసమ్మ ఆలయంలో దేవీ శరన్నవరాత్రులు ఉత్సవాల్లో ఘనంగా నిర్వహిస్తున్నారు. శుక్రవారం కాలనీ రెసిడెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు చింతల శ్రీనివాస్ ముదిరాజ్ దంపతులు అమ్మ వారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ప్రతినిధులు ఎన్.రమేశ్ గౌడ్, జి. ప్రసన్న ఆంజనేయులు, సి.యాదవ రెడ్డి, పి. వెంకటేశ్ గౌడ్ తదితరులు ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు.

**- ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, అక్టోబర్ 11**

## కులగణనతోనే బీసీల భవిష్యత్ : నీలం మధు ముదిరాజ్



ఇయ్యాల్టి న్యూస్, పటాన్ చెరు , అక్టోబర్ 11: దసరా పర్వదినాన్ని పురస్కరించుకుని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా హైదరాబాద్ జుబ్లీహిల్స్ లోని ఆయన నివాసంలో కలిశారు. పూల మొక్క అందించి సీఎం కు దసరా పండుగ, బీసీ కులగణన అమలుపై శుభాకాంక్షలు తెలిపారు. బీసీల సామాజిక, ఆర్థిక, కుల సర్వే తక్షణమే ప్రారంభించి 60 రోజులలో పూర్తి చేసి స్థానిక ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు అమలు చేస్తామని తీసుకున్న నిర్ణయం పట్ల నీలం మధు హర్షం వ్యక్తం చేశారు..



## ఇసుక ట్రాక్టర్ పట్టివేత.

**ఇయ్యాల్టి న్యూస్, మిడ్జిల్, అక్టోబర్ 26: మహబూబ్ నగర్ జిల్లా మిడ్జిల్ మండలం కొత్తపల్లి శివారులో దుందుభి వాగు నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ సీజ్ చేసినట్లు మిడ్జిల్ ఎస్సై శివ నాగేశ్వర్ నాయుడు తెలిపారు. అనుమతులు లేకుండా ఇసుక తరలింపుకు పాలు పడితే చట్టపరమైన చర్యలు తీసుకుని కేసులు నమోదు చేస్తామని ఆయన ఇసుక ట్రాక్టర్ల యజమానులను హెచ్చరించారు.**

## శ్రీ మహంకాళీదేవిగా జైస్వాల్ గార్డెన్ మైసమ్మ



ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, అక్టోబర్ 11: దేవీ శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా చివరి రోజైన శుక్రవారం అంబర్ పేట నియోజకవర్గం గోల్నాక డివిజన్ జైస్వాల్ గార్డెన్ శ్రీశ్రీశ్రీ మైసమ్మ అమ్మవారు శ్రీ మహంకాళీ దేవీగా భక్తులకు దర్శనమిచ్చారు. నవరాత్రుల వేడుకల్లో చండీ హెూమంతో పాటు పలు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు ఎన్.రమేశ్ గౌడ్, జి.ప్రసన్న ఆంజనేయులు, సి.యాదవ రెడ్డి, పి.వెంకటేష్‌గౌడ్, కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు చింతల శ్రీనివాస్ ముదిరాజ్, కె.దిలీప్ గౌడ్, సంతోష్ గుప్త తదితరులు పాల్గొన్నారు.



## తిరుమలలో వైభవంగా శ్రీవారి బ్రహ్మోత్సవాలు..అట్టహాసంగా రథోత్సవం

ఇయ్యాల్టి న్యూస్, ఏపీ, అక్టోబర్ 11: శ్రీవారి బ్రహ్మోత్సవాలు తిరుమలలో వైభవంగా సాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం ఉదయం మహా రథోత్సవాన్ని నిర్వహించారు. శ్రీదేవి, భూదేవి సమేత మలయప్పస్వామి తిరుమాడ వీధుల్లో విహరించారు. గోవింద నామస్మరణతో భక్తులు రథాన్ని లాగారు. స్వామివారిని దర్శించుకున్న భక్తులు పారవశ్యంతో.. గోవిందానామస్మరణతో వీధులు మారుమ్రోగుతున్నాయి. స్వామివారికి కర్పూర హారతులిచ్చి%ా% నైవేద్యాలు సమర్పించారు. అనాది నుంచి రాజులకు రథసంచారం ఆనవాయితీగా వస్తోంది. తిరుమల మాడ వీధుల్లో శ్రీహరి గరుడధ్వజుడై నాలుగు గుర్రాలతో కూడిన రథంపై విహరిస్తున్నాడు. బ్రహ్మోత్సవాల సమయంలో జరిగే ఈ రథోత్సవం ప్రసిద్ధమైంది. తిరుమాఢ వీధుల్లో రథంపై ఊరేగుతున్న శ్రీనివాసునికి భక్తితో నమస్కరిస్తూ ఓం నమో వేంకటేశాయ నామస్మరణ చేస్తున్నారు భక్తులు. మరోవైపు తిరుమల శ్రీవారి సర్వదర్శనానికి 12 గంటలకుపైగా సమయం పడుతోంది. శ్రీవారి దర్శనం కోసం 26 కంపార్ట్‌మెంట్లలో వేచివున్నారు భక్తులు. గురువారం 60వేల775 మంది శ్రీవారిని దర్శించుకోగా..రూ.3 కోట్లకుపైగా హుండీ ఆదాయం వచ్చింది.



## ఏలూరులో విషాదం.. భర్త, ఇద్దరు కూమారుల మృతి.. మనస్థాపంతో భార్య ఆత్మహత్య..

ఇయ్యాల్టి న్యూస్, ఏపీ , అక్టోబర్ 11:ఏపీ ఏలూరు జిల్లా పెదవేగి మండలం కవగుంటలో మరో విషాదం చోటు చేసుకుంది. కట్టుకున్న భర్త.. కన్న ఇద్దరు కుమారులు ఒకేసారి మృతిచెందడంతో.. రెండు రోజులు తీవ్ర మనస్థాపంతో ఉన్న భార్య దేవి.. చివరకు తాను కూడా ప్రాణాలు విడిచింది.. మీరు లేని చోట నేను ఉండలేను అంటూ.. ఎక్కిఎక్కి ఏడ్చిన ఆమె.. చివరకు కన్నుమూసి.. తన భర్త, ఇద్దరు పిల్లల దగ్గరకు వెళ్లిపోవాలనుకుందేమో.. ఉరి వేసుకుని ప్రాణాలు తీసుకుఇంది.. ఈ ఘటన ఏలూరులో విషాదంగా మారింది.. అయితే, రెండు రోజుల క్రితం పోలవరం కుడి కాలువలో పడి భర్త శెట్టిపల్లి వెంకటేశ్వరరావు.. ఇద్దరు పిల్లలు మణికంఠ, సాయికుమార్ మృతి చెందారు.. ఊహించని ఈ ఘటన.. ఆ కుటుంబంలోని అందరి ప్రాణాలు తీస్తుందనుకోలేదు.. వేంకటేశ్వర రావు భార్య దేవి తీవ్ర మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకుంది. భర్త , ఇద్దరు కుమారులు చనిపోవడంతో బాత్రూంలో చీరతో ఊరి వేసుకుని దేవి బలవన్మరణానికి పాల్పడింది. స్నానానికి వెళ్లిన దేవి ఎంతసేపటికి బయటకు రాకపోవడంతో బంధువులు విషయాన్ని గమనించారు. అప్పటికే దేవి మృతి చెందడంతో బంధువులు.. గ్రామస్తులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. అయితే, రెండు రోజుల వ్యవధిలోనే ఆ కుటుంబంలో నలుగురు ప్రాణాలు కోల్పోవడం విషాదంగా మారింది..



## తెలంగాణ గ్రూప్-3 అభ్యర్థులకు బిగ్ అప్‌డేట్..

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్ , అక్టోబర్ 11:తెలంగాణ గ్రూప్-3 అభ్యర్థులకు టీజీపీఎస్సీ (తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్) బిగ్ అప్‌డేట్ ఇచ్చింది. నవంబర్ 17, 18 తేదీల్లో పరీక్షలు నిర్వహిస్తామని చెప్పిన బోర్డు.. తాజాగా షెడ్యూల్‌ను రిలీజ్ చేసింది. కాగా.. ఎగ్జామ్స్‌కు వారం రోజుల ముందు హాల్ టికెట్లను విడుదల చేస్తామని పేర్కొంది. మరోవైపు.. మోడల్ ఆన్సర్ బుక్‌లెట్లను అధికారిక వెబ్‌సైట్‌లో ఉంచినట్లు తెలిపింది. మొత్తం 1388 గ్రూప్-3 పోస్టులను భర్తీ చేయనుంది. ఇందుకోసం.. రాష్ట్రంలో దాదాపు 5,36,477 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. తాజాగా ఈ పోస్టులకు సంబంధించి రాత పరీక్ష తేదీలను టీజీపీఎస్సీ ప్రకటించింది. గ్రూప్-3 ఉద్యోగ ప్రకటనలో భాగంగా మొదటగా 2022 డిసెంబర్ 30న 1363 పోస్టులతో నోటిఫికేషన్ విడుదల చేసింది. తర్వాత.. మరో 13 పోస్టులు చేర్చారు. బీసీ గురుకుల సొసైటీలో ఖాళీగా ఉన్న 12 పోస్టులను అదనంగా చేర్చడంతో మొత్తం పోస్టుల సంఖ్య 1375కి పెరిగింది. అనంతరం నీటిపారుదల శాఖ ఈఎన్సీ కార్యాలయంలో 13 జూనియర్ అసిస్టెంట్ పోస్టులు ఖాళీగా ఉన్నట్లు గుర్తించింది. ఈ క్రమంలో.. మరోసారి 13 పోస్టులు కలపింది. దీంతో.. మొత్తం కొలువుల సంఖ్య 1388కి పెరిగాయి.



## ఏపీకి నిధులు.. తెలంగాణకు గుండు సున్నా: కేంద్రంపై హరీశ్ ఫైర్

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్ , అక్టోబర్ 11:తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం మరోసారి గుండు సున్నా ఇచ్చిందని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శించారు. గోదావరి పుష్కరాల కోసం ఏపీకి కేంద్రం రూ. 100 కోట్ల నిధులు ఇచ్చిందని... తెలంగాణకు మాత్రం గుండు సున్నా ఇచ్చిందని మండిపడ్డారు. తెలంగాణకు రావాల్సిన నిధుల కోసం పోరాడడంలో బీజేపీ, కాంగ్రెస్ ఘోరంగా విఫలమయ్యాయని దుయ్యబట్టారు.రాష్ట్రంలో 8 మంది బీజేపీ ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నా... తెలంగాణకు కేంద్రం ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని అన్నారు. కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు వచ్చింది సున్నా అని... ఇదే సమయంలో ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక నిధుల కింద రూ. 15 వేల కోట్లు మంజూరయ్యాయని వ్యాఖ్యానించారు. లోక్‌సభలో బీఆర్ఎస్ బలమైన స్థానంలో ఉండి ఉంటే.. ఈ అన్యాయాన్ని తాము జరగనిచ్చే వాళ్లం కాదని అన్నారు. మరోసారి తెలంగాణను పక్కన పెట్టారా? అని ప్రశ్నించారు. ఈ పక్షపాత ధోరణి ఎందుకని అడిగారు. ఇతర రాష్ట్రాలతో సమాన వాటాను తెలంగాణ డిమాండ్ చేస్తోందని చెప్పారు.



నేషనల్, ఇంటర్నేషనల్ , క్రైం, వైరల్ న్యూస్

ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/

శనివారం 12 అక్టోబరు 2024



# ఈ వారాన్ని నష్టాలతో ముగించిన స్టాక్ మార్కెట్లు

**ఇయ్యాల్టి న్యూస్, బిజినెస్, అక్టోబర్ 11:దేశీయ స్టాక్ మార్కెట్లు ఈ వారాన్ని నష్టాలతో ముగించాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలు, ఫైనాన్షియల్ స్టాక్స్ లో అమ్మకాల ఒత్తిడితో మార్కెట్లు నష్టపోయాయి. శుక్రవారం ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 230 పాయింట్లు కోల్పోయి 81,381కి పడిపోయింది. నిఫ్టీ 34 పాయింట్లు నష్టపోయి 24,964 వద్ద స్థిరపడింది. బీఎస్ఈ సెన్సెక్స్ టాప్ గెయినర్స్:హెచ్సీఎల్ టెక్నాలజీస్ (1.63%), టెక్ మహీంద్రా (1.57%), జేఎస్ డబ్ల్యూ స్టీల్ (1.02%), హిందుస్థాన్ యూనిలీవర్ (0.96%), ఇన్ఫోసిస్ (0.83%). టాప్ లూజర్స్:టీసీఎస్ (-1.84%), మహీంద్రా అండ్ మహీంద్రా (-1.83%), ఐసీఐసీఐ బ్యాంక్ (-1.64%), మారుతి (-1.30%), పవర్ గ్రిడ్ కార్పొరేషన్ (-1.30%).**




# కాంగ్రెస్‌ని మరోసారి దెబ్బతీసిన ఆప్..

## జమ్మూకాశ్మీర్‌లో ఎన్సీకి మద్దతు..



ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, అక్టోబర్ 11: అతివిశ్వాసంతో కాంగ్రెస్ హర్యానాని చేజేతుల చేజార్చుకుంది. తామే గెలుస్తామనే అతి నమ్మకంతో ఆప్ పార్టీలో పొత్తు పెట్టుకోలేదు. దీంతో బీజేపీ వ్యతిరేక ఓటును ఆమ్ ఆద్మీ పార్టీ(ఆప్) చీల్చగలిగింది. దీంతో కేవలం ఒక్క శాతం కన్నా తక్కువ ఓట్లతో బీజేపీ కన్నా 11 సీట్లను వెనకబడింది. ఈ ఎన్నికల్లో ఆప్ 1.79 శాతం ఓట్లను సాధించింది. ఈ ఎన్నికల్లో బీజేపీ 48 స్థానాల్లో గెలిస్తే, కాంగ్రెస్ 37 స్థానాలు గెలిచి వరసగా మూడోసారి అధికారానికి దూరమైంది. ఆప్ అడిగిన స్థానాలు కాంగ్రెస్ ఇవ్వకపోవడంతో హర్యానా ఎన్నికల్లో విడిగానే పోటీ చేసింది. పొత్తు పెట్టుకోకపోవడంపై కాంగ్రెస్‌ని దాని మిత్ర పక్షాలు కూడా విమర్శిస్తున్నాయి. ఇదిలా ఉంటే, తాజాగా కాంగ్రెస్‌కి ఆప్ మరో మాస్టర్ స్ట్రోక్ ఇచ్చింది. జమ్మూ కాశ్మీర్‌లో నేషనల్ కాన్ఫరెన్స్-కాంగ్రెస్ కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతోంది. మొత్తం 90 స్థానాలు ఉన్న జమ్మూ కాశ్మీర్ అసెంబ్లీలో 46 మ్యాజిక్ ఫిగర్. ఈ ఎన్నికల్లో ఎన్సీ 42, బీజేపీ 29, కాంగ్రెస్ 06 సీట్లను గెలిచింది. అనూహ్యం ఆప్ నుంచి ఒకరు విజయం సాధించారు. ఇప్పటికే ఎన్సీకి ముగ్గురు ఇండిపెండెంట్ ఎమ్మెల్యేలు మద్దతు తెలిపారు. తాజాగా ఆప్ ఎమ్మెల్యే , దోడా నియోజకవర్గం నుంచి గెలిచిన మెహ్రాజ్ మాలిక్ కూడా ఎన్సీకి మద్దతు తెలుపుతూ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హాకు మద్దతు లేఖ ఇచ్చారు. దీంతో కాంగ్రెస్ లేకుండానే ఎన్సీ మ్యాజిక్ ఫిగర్ 46ని దాటింది. జమ్మూ కాశ్మీర్ అభివృద్ధికి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ మద్దతు చాలా అవసరం. చాలా వరకు అధికారాలు లెఫ్టినెంట్ గవర్నర్ చేతుల్లోనే ఉంటాయి. కాంగ్రెస్‌తో ఏదైనా విభేదాలు వచ్చినా, ప్రభుత్వానికి ఎలాంటి ఇబ్బంది లేకుండా ముందే ఎన్సీ సర్దుకుంటోంది.

## రష్యా- ఇరాన్ అధ్యక్షుల భేటీ..! ఉత్కంఠ రేపుతున్న సమావేశం!



ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, అక్టోబర్ 11:పశ్చిమాసియాలో ఉద్రిక్తతల వేళ ఇరాన్-రష్యా అధ్యక్షుల సమావేశం ఆసక్తి రేపుతోంది. హిజ్బుల్లా లక్ష్యంగా లెబనాన్‌పై ఇజ్రాయెల్ భీకరదాడులు కొనసాగిస్తోంది. ఈ నేపథ్యంలో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజిష్కియాన్ శుక్రవారం భేటీ అయ్యారు. ఇరువురు నేతలు తుర్క్‌మెనిస్థాన్ రాజధాని ఆష్గాబత్‌లో సమావేశం అయ్యారు. ఈ మేరకు రష్యా మీడియా వెల్లడించింది. ఇద్దరి భేటీలో ద్వైపాక్షిక అంశాలు, పశ్చిమాసియాలో అస్థిర పరిస్థితులపై చర్చించనున్నట్లు తెలుస్తోంది. ఇదే విషయాన్ని ఇరాన్‌కు చెందిన వార్తా సంస్థలు వెల్లడించాయి. ప్రస్తుత ఉద్రిక్తతల నేపథ్యంలో రష్యా నుంచి ఇరాన్ సైనిక పరమైన అంశాలు చర్చకు రానున్నట్లు తెలుస్తోంది. రష్యాకు చెందిన ఎస్‌యూ-35 యుద్ధవిమానాలు, అత్యాధునిక గగనతల రక్షణ వ్యవస్థ ఎస్- 400 వంటి వాటిని ఇరాన్ కోరుతున్నట్లు పలు కథనాలు పేర్కొన్నాయి.

ఇటీవల రష్యా విదేశాంగ మంత్రి ఇరాన్‌లో పర్యటించారు. ఇరాన్‌తో తమ మైత్రిని కొనసాగిస్తామని చెప్పారు. ఇదిలా ఉంటే ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడులు చేసేందుకు సిద్ధమవుతోంది. ఇరాన్‌లోని చమురు, అణు కేంద్రాల లక్ష్యంగా ఇజ్రాయెల్ దాడులు చేయొచ్చని వార్తలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఇరాన్-రష్యా అధ్యక్షుల సమావేశంపై సర్వత్రా ఉత్కంఠ రేపుతోంది.

## క్లాస్ రూమ్‌లో పిల్లలతో....ఈ టీచర్ ఏం చేయించుకుందంటే....?



ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, అక్టోబర్ 11:పాఠశాల అంటే విద్యార్థులు కొత్త విషయాలు నేర్చుకునే దేవాలయం.. కానీ అలాంటి పాఠశాలలో కొందరు ఉపాధ్యాయులు చేస్తున్న పనులు ఉపాధ్యాయ వృత్తికే మచ్చ తెస్తున్నాయి. కొందరు ఉపాధ్యాయులు ఉపాధ్యాయ వృత్తిని దుర్వినియోగం చేస్తున్న వీడియోలు ఈమధ్య మనం సోషల్ మీడియాలో చూస్తునే ఉన్నాం.. తాజాగా ఇలాంటి సంఘటన ఒక్కటి నెటింట్లో చక్కర్లు కొడుతుంది. ఓ ప్రభుత్వ పాఠశాలలో నేలపై పడుకుని ఒక ఉపాధ్యాయురాలు విద్యార్థులతో మసాజ్ చేయంచుకోవడం సంచలనంగా మారింది. ఈ ఘటన రాజస్థాన్ రాష్ట్రంలోని జైపూర్‌లో చోటుచేసుకుంది.కర్తార్‌పూర్‌లోని ప్రభుత్వ హయ్యర్ ప్రైమరీ స్కూల్‌లో ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయురాలు నేలపై పడుకుని ఉండగా, విద్యార్థులు ఆమెపై నిలబడి కాళ్లకు మసాజ్ చేస్తున్న ఓ వీడియో సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. టీచర్ పిల్లలతో మసాజ్ చేయించుకోవడంతో సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ వీడియో చూసిన నెటిజన్లు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇలా పిల్లలతో మాసాజ్ చేయించుకోవడం కరెక్ట్ కాదని కామెంట్లు పెడుతున్నారు. టీచర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. ఈ సంఘటనపై పలువురు ఉపాధ్యాయులు కూడా తమ అసంతృప్తిని వ్యక్తం చేశారు. తాజాగా ఈ విషయంపై పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అంజు చౌదరి స్పందించింది. ఈ వైరల్ అవుతున్న వీడియోను తాను కూడా చూసినట్లు తెలిపారు. టీచర్ అనారోగ్యంతో ఉండవచ్చని, తన పాదాలకు మసాజ్ చేయమని పిల్లలను అభ్యర్థించి ఉండవచ్చని ఆమె చెప్పుకొచ్చారు. అయితే ఇందులో నిజానిజాలు తెలియాలంటే విచారణ జరుపుతామని ఆమె స్పష్టం చేశారు. పాఠశాల యాజమాన్యం, విద్యాశాఖ ఇప్పటి వరకు ఎలాంటి అధికారిక ప్రకటన విడుదల చేయలేదు.

## ఈ వయసులోనే ఇలా ఉన్నారంటే, ఆ వయసులో..?



ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, అక్టోబర్ 11:నవరాత్రి పండుగ అంటే ఎవరికి ఇష్టం ఉండదు చెప్పండి. ముఖ్యంగా దాండియా అంటే చాలా మందికి ఇష్టం ఉంటుంది. ఈ సందర్భంగా నవరాత్రుల సందర్భంగా వృద్ధ దంపతులు దాండియా డ్యాన్స్ చేస్తున్న వీడియో నెటింట్లో చక్కర్లు కొడుతుంది. ఈ వీడియో చూస్తే మనకు ఏజ్ అనేది ఒక్క నెంబర్ మాత్రమేనని అర్థమవుతుంది. ఇన్‌స్టాగ్రామ్ ఇన్‌ఫ్లుయెన్సర్ తనీష్ షా ఓ వీడియో షేర్ చేశాడు.ఈ జంట సంప్రదాయ దుస్తులలో, శక్తివంతంగా మచ్చలేని గార్బా కదలికలను ప్రదర్శిస్తున్నారు. " నవరాత్రి అనేది పండుగ మాత్రమే కాదు, ఇది ఒక భావోద్వేగం!" అనే క్యాప్షన్ వీడియోతో పాటు జత చేశాడు. దీంతో ఈ వీడియో నెటింట్లో పెట్టిన కొద్ది క్షణాల్లో వైరల్‌గా మారింది. ప్రస్తుతం 10 మిలియన్లకు పైగా వ్యూస్ ఈ వీడియోకు వచ్చాయంటే వీడియో ఎంత ట్రెండ్ అవుతుందో అర్థం చేసుకోవచ్చు..ఈ వీడియో చూసిన నెటిజన్లు రకరకలుగా స్పందిస్తున్నారు. ఆ జంట మన కంటే చాలా యంగ్ మరియు ఎనర్జిటిక్‌గా ఉన్నారని కామెంట్లు చేస్తున్నారు. మరొకరు వారు ఈ వయస్సులో కూడా ఇంత జోష్‌లో ఉన్నారంటే మాములు విషయం కాదు కామెంట్లు పెడుతున్నారు. వాళ్లు ఈ వయస్సులోనే ఇలా ఉంటే.. వయస్సులో ఉన్నప్పుడు ఎలా ఉండి ఉంటారో అని మరొకరు కామెంట్ పెట్టారు. ఏజ్ అనేది జస్ట్ నెంబర్ మాత్రమేనని ఇంకొకరు కామెంట్ పెట్టారు.

## పట్టపగలే రెచ్చిపోయిన మహిళ దొంగ..

## ఏకంగా 28 కిలోల వెండితో పరార్..



ఇయ్యాల్టి న్యూస్, క్రైం, అక్టోబర్ 11: గుజరాత్‌లో పట్టపగలే దొంగతనం జరిగింది. గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో పట్టపగలు దోపిడీకి పాల్పడిన ఉదంతం వెలుగు చూసింది. అహ్మదాబాద్‌లోని కృష్ణానగర్‌లో ఓ వ్యక్తి బ్యాగ్‌లో 28 కిలోల వెండి తీసుకుని షాప్‌లోంచి అప్పుడే బయటకు వచ్చాడు. ఇక బయల్దేరేందుకు బైక్ మీద కూర్చొని ఉన్నాడు. ఇది గమనించిన ఓ మహిళ ముఖం కనిపించకుండా మాస్క్ కట్టుకుని వచ్చింది..చాకచక్యంగా ఆ వెండి ఉన్న బ్యాగ్ తీసుకుని అక్కడ్నుంచి పరారయ్యింది. అక్కడకు కాస్త దూరంగా అప్పటికే మరో వ్యక్తి బైక్‌తో సిద్ధంగా ఉన్నాడు. ఆమెను బైక్ ఎక్కించుకుని ఇద్దరూ కలిసి ఉడాయించారు. అక్కడే ఉన్న స్థానికులు వారిని వెంబడించినప్పటికీ ఫలితం లేకపోయింది. అప్పటికే వారిద్దరూ తప్పించుకున్నారు. చోరీకి గురైన 28 కిలోల వెండి విలువ రూ.23.5లక్షల వరకు ఉంటుందని చెబుతున్నారు. దీంతో బాధితుడు బోరుమంటూ పోలీసులను ఆశ్రయించాడు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో నెట్టింట వైరలవుతుంది.

## ఇది యుద్ధాల యుగం కాదు..

## దౌత్యానికి ప్రాధాన్యమివ్వాలి..: ప్రధాని మోదీ



ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, అక్టోబర్ 11:ప్రపంచంలోని వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న ఘర్షణలు గ్లోబల్ సౌత్ దేశాలపై అత్యంత ప్రతికూల ప్రభావాన్ని చూపుతున్నాయని భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. లావోస్‌లోని 19వ ఈస్ట్ ఆసియా సమ్మిట్‌లో ఆయన మాట్లాడుతూ.. నేను బుద్ధుడి బోధనలను అనుసరించే దేశం నుంచి వచ్చాను అని పేర్కొన్నారు. ఇది యుద్ధాల యుగం కాదు.. యుద్ధంతో సమస్యలకు పరిష్కారాలు లభించవు అని మోదీ వెల్లడించారు. ప్రపంచంలోని వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న ఘర్షణలు గ్లోబల్ సౌత్ దేశాలపై అత్యంత ప్రతికూల ప్రభావాన్ని చూపుతున్నాయని నరేంద్ర మోడీ తెలిపారు.ఇక, ప్రపంచ శాంతి భద్రతకు ఉగ్రవాదం సైతం తీవ్రమైన పెను సవాలుగా మారింది అని ప్రధాని నరేంద్ర మోడీ చెప్పుకొచ్చారు. దీన్ని ఎదుర్కొనేందుకు మానవత్వంపై విశ్వాసమున్న శక్తులన్నీ కలిసి కట్టుగా పని చేయాలని పిలుపునిచ్చారు. అదే విధంగా సైబర్, సముద్ర, అంతరిక్ష రంగాలలో పరస్పర సహకారాన్ని బలోపేతం చేసుకోవాలి అని ఆయన వెల్లడించారు. కాగా, సార్వభౌమాధికారం, ప్రాదేశిక సమగ్రత, అంతర్జాతీయ చట్టాలను ప్రతి ఒక్కరు గౌరవించాలి.. సమస్యల పరిష్కారానికి చర్చలకు, దౌత్యానికి ప్రాధాన్యమివ్వాలన్నారు. యురేషియా, పశ్చిమాసియాల్లో శాంతి స్థిరత్వం పునరుద్ధరించాలని ప్రధాని మోడీ తెలిపారు.

## మార్కెట్‌లోకి టెస్లా రోబోవ్యాన్....

## ఆవిష్కరించిన ఎలాన్ మస్క్..




ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, అక్టోబర్ 11:టెస్లా సీఈవీ ఎలాన్ మస్క్ తన సృజనాత్మకతతో మరోసారి ప్రపంచాన్ని ఆశ్చర్య పర్చేశారు. కాగా, ఆ సంస్థ రూపొందించిన రోబో వ్యాన్‌ను 'వీరోబో' ప్రోగ్రాంలో ప్రదర్శించారు. కాలిఫోర్నియాలోని వార్నర్ బ్రదర్స్ ప్రాంగణంలో దీనిని నిర్వహించారు. కాగా, రోబోవ్యాన్ సాధారణ డిజైన్లకు పూర్తి భిన్నంగా కనిపిస్తుంది. అది రైలు ఇంజిన్ లాంటి డిజైన్‌లో తయారు చేశారు. అయితే, దీని చక్రాలు బయటకు కనిపించకడం లేదు. దీన్ని 20 మంది ప్రయాణికులను లేదా సరకులను తరలించేందుకు ఉపయోగించొచ్చని టెస్లా సంస్థ చెప్పుకొచ్చింది. కాగా, ఈ వ్యాను మైలు దూరం ప్రయాణించడానికి 5 నుంచి 10 సెంట్ల వరకు ఖర్చవుతుందని టెస్లా చీఫ్ ఎలాన్ మస్క్ వెల్లడించింది. దీనిని అటానమస్ సెల్ఫ్ డ్రైవింగ్ కోసం నిర్మించినట్లు సమాచారం. దీంతో టెస్లా మాస్ ట్రావెల్ సెగ్మెంట్లోకి కూడా ప్రవేశించింది. ఇప్పటి వరకు ఆ సంస్థ వాహనాల లైనప్ కేవలం చిన్నవాటి పరిమితమైంది. అయితే, రెండు డోర్లతో ఉన్న ఈ కారుకు స్టీరింగ్ వీల్, పెడల్స్ లేవు.. దానిని ఎలాన్ మస్క్ సైబర్ క్యాబ్ అని వీక్షకులకు పరిచయం చేశారు. దీని తయారీ 2026 నుంచి స్టార్ట్ అవుతుంది. దీనిని కస్టమర్లు 30,000 డాలర్ల కంటే తక్కువకే కొనుగోలు చేయొచ్చన్నారు. ప్రతీ మైలు ప్రయాణానికి 20 సెంట్లు ఖర్చవుతుందని చెప్పుకొచ్చారు. అటానమస్ కార్లను సాధారణ వాహనాల కంటే 5 నుంచి 10 రెట్లు అదనంగా ఉపయోగించవచ్చని ఎలాన్ మస్క్ వెల్లడించారు.

## బంగ్లాదేశ్‌లో ప్రధాని మోదీ బహుమతిగా ఇచ్చిన కాళీ దేవి కిరీటం చోరీ..



ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, అక్టోబర్ 11:బంగ్లాదేశ్ వ్యాప్తంగా దేవీ నవరాత్రి ఉత్సవాల ఘనంగా కొనసాగుతున్నాయి. దుర్గాపూజ సందర్భంగా బంగ్లాలో 4 రోజుల పాటు అక్కడి ప్రభుత్వం సెలవులు ప్రకటించింది. అయితే, మరోవైపు బంగ్లాదేశ్‌లోని సత్ఖిరా నగరంలోని శ్యామ్‌నగర్‌లో ఉన్న ప్రసిద్ధ జెషోరేశ్వరి కాళీ ఆలయంలోని బంగారు కిరీటం అపహరణకు గురైంది. ఈ ఘటన ఆలయంలోని సీసీటీవీ కెమెరాల్లో రికార్డైంది. అందులో ఓ యువకుడు బంగారు కిరీటం తీసుకెళ్తున్న దృశ్యాలు కనబడుతున్నాయి. కాగా, బంగ్లాదేశ్‌లోని ఈ కాళీ ఆలయ కిరీటంతో ప్రధాని మోడీకి ప్రత్యేక అనుబంధం ఉంది. 2021లో ప్రధాని మోదీ బంగ్లాదేశ్‌లో పర్యటించినప్పుడు ఈ ఆలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. అంతేకాదు, ఆలయంలోని కాళీమాతకు బంగారు కిరీటాన్ని గిఫ్ట్ గా ఇచ్చారు. అయితే, ఇప్పుడు ఆ కిరీటం దుర్గాపూజ ప్రత్యేక సందర్భంలో దొంగతనం చేశారు.

## పాపం.. పెండ్లిల పెళ్ళాం ముందే ఇజ్జత్ పాయే..!



ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, అక్టోబర్ 11:సోషల్ మీడియా పుణ్యమా అని ఏం జరిగినా కొన్ని నిమిషాల్లో తెలుస్తుంది. ముఖ్యంగా వెడ్డింగ్‌లో జరిగే కొన్ని విషయాలు మనకు నవ్వు తెప్పిస్తాయి. ఫన్నీ వెడ్డింగ్ వీడియోలు తరచుగా వైరల్ అవుతూ ఉంటాయి. తాజాగా అలాంటి ఓ వీడియో నెటింట్లో తెగ హల్‌చల్ చేస్తుంది. వెడ్డింగ్‌లో పెళ్లికూతరు పక్కనే ఉండగా బంధువులందరీ ముందే వరుడి పైజామా ఊడిపోయింది. ఆ తర్వాత ఏం జరిగింది? పెళ్లి కూతరి రియాక్షన్ ఏంటి? చివరకు ఏం జరిగిందో మీరే చూడండి.. వధూవరులు వేదికపై నిలబడి దండలు మార్చుకుంటారు. ఈ నేపథ్యంలో మొదట వధువు వరుడి మెడలో దండ వేస్తుంది. ఆ తర్వాత వరుడి వంతు వచ్చినప్పుడు వధువు మెడలో దండ వేస్తుండగా పైజామా అకస్మాత్తుగా జారిపోతుంది. ఇది వరుడికి అర్థం కాదు. ఏం జరుగుతుంది అని గ్రహించేలోపే తీరా చూస్తే పైజామా ఊడిపోయి కింద ఉంటుంది. దాన్ని త్వరగా పైకి ఎత్తుకుంటాడు వరుడు.. అది చూసిన వధువు పగలబడి నవ్వుతుంది. పెళ్లిలో ఉన్నవారు కూడా నవ్వుతారు. దీంతో వరుడు కూడా సిగ్గుతో నవ్వుతూ ఉంటాడు. ఈ ఫన్నీ మ్యారేజ్ మూమెంట్ వీడియో నెటింట్లో చక్కర్లు కొడుతుంది. ఈ వీడియోను చూసిన నెటిజన్లు రకరకలుగా స్పందిస్తున్నారు. పెళ్ళాం ముందే ఇజ్జత్ పాయే అని కొందరు కామెంట్లు పెడుతున్నారు. పాపం.. ఈ కష్టం పగవాడికి కూడా రావద్దు అని మరికొందరు కామెంట్లు చేస్తున్నారు.

ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.com/
శనివారం 12 అక్టోబరు 2024



చూసి ముర్వాలే

## మెగా ఫ్యాన్స్‌కు క్రేజీ అప్‌డేట్.. దసరాకి 'విశ్వంభర' టీజర్.!



ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, అక్టోబర్ 11:మెగాస్టార్ చిరంజీవి ప్రధాన పాత్రలో నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'విశ్వంభర'. పాన్ ఇండియా స్థాయిలో సోషియో ఫాంటసీ చిత్రంగా తెరకెక్కుతున్న ఈ సినిమాకు బింబిసార' ఫేమ్ వశిష్ట దర్శకత్వం వహిస్తుండగా.. కోలీవుడ్ స్టార్ హీరోయిన్ త్రిష దాదాపు 18 ఏండ్ల తర్వాత చిరంజీవితో కలిసి ఇందులో నటిస్తుంది. ప్రస్తుతం ఈ సినిమా శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న విషయం తెలిసిందే. ఇప్పటికే సగానికి పైగా షూటింగ్ కంప్లీట్ చేసుకున్న ఈ చిత్రం రెండు పాటలు, క్లైమాక్స్ షూట్ మిగిలిఉన్నట్లు తెలిపింది. ఈ సినిమాను 2025 సంక్రాంతి కానుకగా తీసుకురానున్నట్లు మేకర్స్ ప్రకటించారు.ఇక విడుదల తేదీ దగ్గర పడుతున్న నేపథ్యంలో ప్రమోషన్స్ మొదలుపెట్టనుంది చిత్రబృందం. అయితే ఈ సినిమా టీజర్‌ను దసరా కానుకగా విడుదల చేయనున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. చెప్పినట్లుగానే మేకర్స్ దసరా పండుగనాడు ఈ మూవీ టీజర్‌ను వదలబోతున్నట్లు తెలుస్తుంది. దీనికి సంబంధించి ఇప్పటికే సోషల్ మీడియాలో వార్తలు వైరల్ అవుతున్నాయి. యూవీ క్రియేషన్స్ బ్యానర్‌పై వంశీ, ప్రమోద్ విక్రమ్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రానికి ఆర్ఆర్ఆర్ ఫేం లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి బ్యాక్ గ్రౌండ్ స్కోర్, సంగీతం అందిస్తున్నారు.

దసరా విషెస్ చెప్తూ..

## ట్రెడిషనల్ ఫొటోలు వదిలిన నభా నటేష్



ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, అక్టోబర్ 11: కర్ణాటక రాష్ట్రం ఉడుపి జిల్లాకు చెందిన హీరోయిన్ నభా నటేష్ కు చిన్నప్పటి నుండి మోడలింగ్ పై మక్కువ ఉండేది. ప్రకాష్ బెలవాడి సపోర్ట్ తో భరతనాట్యం, డాన్స్ నేర్చుకుంటూ స్కూల్ లో ప్రదర్శనలు ఇస్తూ ఉండేది. యాక్టింగ్ లో శిక్షణ తీసుకొని కన్నడ ఇండస్ట్రీలో ఎంట్రీ ఇచ్చింది .

## ఈమె అందానికి ఇంత డిమాండా... ఏకంగా కోట్లకు కోట్లు



ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, అక్టోబర్ 11: ఫిల్మ్ ఇండస్ట్రీలో ఆ ముద్దుగుమ్మకున్న క్రేజ్ గురించి ప్రత్యేకించి చెప్పనక్కర్లేదు. అడపదడప సినిమాలు చేస్తూనే తన క్యూట్ లుక్స్ తో కుర్రాళ్ల గుండెలకు గాయాలు చేస్తోంది. రీసెంట్ గా ఈ అమ్మడు ఇన్స్టాగ్రామ్ లో ప్రధాని మోదీని క్రాస్ చేసింది. ఇప్పుడు మరో మెట్టు పైకి ఎక్కింది.బాలీవుడ్ సినిమాల్లోకి ఓ నటుడి కూతురుగా ఎంట్రీ ఇచ్చి ఇప్పుడు దీపికాపడుదొనె,అలియాభట్,జాన్వీకపూర్ ప్రియాంకచోప్రా లాంటి గ్లామరస్ బ్యూటీల కంటే ఈ హీరోయిన్ క్రేజ్ అమాంతం పెరుగుతోంది.గత నెలలో 91 మిలియన్ ఫాలోవర్స్ తో ఇన్ స్టాగ్రామ్ లో ప్రధానిని బీట్ చేసిన శ్రద్ధాకపూర్ ఇప్పుడు 93.5 మిలియన్ ఫాలోవర్స్ తో మరింత క్రేజీ ఫిగర్ గా మారిపోయింది. ఈ అమ్మడు రీసెంట్ గా వైట్ డ్రెస్సులో ఏంజెల్ లా మారిపోయింది. గాగ్రా, చోళీపై దుపట్టా లేకుండా ఫోటోషూట్ చేసి అబ్బాయిలకు నిద్రలేకుండా చేస్తోంది శ్రద్ధాకపూర్. ఈఫోటోలకు లక్షల్లో లైక్స్ వస్తున్నాయి.

'బలగం' దర్శకుడి కొత్త మూవీ..

## 'ఎల్లమ్మ' షూటింగ్ అప్‌డేట్ ఇచ్చిన దిల్ రాజు




ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, అక్టోబర్ 11: గత ఏడాది చిన్నసినిమాగా విడుదలై బ్లాక్ బస్టర్ అందుకున్న చిత్రం 'బలగం' తెలంగాణలోని కుటుంబ మూలాలు, భావోద్వేగాల నేపథ్యంలో వచ్చిన ఈ చిత్రం మంచి విజయాన్ని అందుకోవడమే కాకుండా విమర్శకుల ప్రశంసలు అందుకుంది. కమెడియన్ వేణు ఎల్దండి దర్శకత్వం (డెబ్యూ) వహించిన ఈ చిత్రంలో ప్రియదర్శి, కావ్య కల్యాణ్ రామ్ హీరోహీరోయిన్లుగా నటించగా.. వేణు ఎల్దండి, మురళీధర్ గౌడ్, జయరామ్, రూప, రచనా రవి కీలక పాత్రల్లో కనిపించారు. అయితే ఈ సినిమా అనంతరం అందరిచూపు దర్శకుడు వేణుపై పడిన విషయం తెలిసిందే. బలగం లాంటి బ్లాక్ బస్టర్ తర్వాత వేణు ఎలాంటి సినిమా తీయబోతున్నాడు అని సినీ ప్రేక్షకులు ఎదురుచూస్తుండగా.. తన తర్వాతి ప్రాజెక్ట్ 'ఎల్లమ్మ' అంటూ అందరికి షాక్ ఇచ్చాడు. అయితే 'ఎల్లమ్మ' అంటూ వస్తున్న ఈ ప్రాజెక్ట్ ఎలా ఉండబోతుంది ఎవరు లీడ్ రోల్ చేయబోతున్నారు అనేది సస్పెన్స్‌గా మారింది. అయితే ఈ సినిమాలో నాని లేదా నితిన్ హీరోగా నటించబోతున్నట్లు సమాచారం. ఇక ఈ ప్రాజెక్ట్ అనౌన్స్ చాలా రోజులు అయిన ఇప్పటివరకు ఎటువంటి అప్‌డేట్ ఇవ్వలేదు. ఇదిలావుంటే చాలా రోజుల తర్వాత ఎట్టకేలకు ఈ మూవీకి సంబంధించి ఒక అప్‌డేట్ వచ్చింది. ఒక మూవీ ఈవెంట్‌లో బలగం వేణుని నిర్మాత దిల్ రాజు అడుగుతూ.. ఎల్లమ్మ ఎప్పుడు ఉంటుందని ప్రశ్న వేస్తాడు. దీనికి వేణు సమాధానమిస్తూ.. సార్ అంతా మీ చేతుల్లోనే ఉంది మీరు ఇప్పుడు మొదలుపెట్టమన్నా స్టార్ట్ చేస్తాను. నవంబర్ నుంచి స్టార్ట్ చేద్దామా అని అడుగగా.. వద్దు సామీ ఫిబ్రవరి నుంచి స్టార్ట్ చేద్దాం అంటూ దిల్ రాజు అంటాడు. దీంతో ఈ ప్రాజెక్ట్‌ను ఫిబ్రవరిలో అధికారికంగా లాంచ్ చేయబోతున్నట్లు తెలుస్తుంది. ఇక ఈ క్రేజీ ప్రాజెక్ట్‌కు దిల్ రాజు నిర్మాతగా వ్యవహారించనున్నాడు.



## దుబాయ్‌లో ఎంజాయ్ చేస్తూ... అరియనా గ్లోరీ ఫొటోలు వైరల్..

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, అక్టోబర్ 11: నటి, యాంకర్ అరియనా గ్లోరీ తాజాగా దుబాయ్ వెళ్లి అక్కడ వెకేషన్ ని ఎంజాయ్ చేస్తూ ఫొటోలు సోషల్ మీడియాలో షేర్ చేస్తుంది.



## పారితోషికం తగ్గించిన మంగళూరు భామ..

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, అక్టోబర్ 11: మంగళూరు భామ పూజా హెగ్డే ఇటీవలకాలంలో రేసులో కాస్త వెనకబడింది. వరుస ఫ్లాపులు ఆమెను నిరుత్సాహానికి గురిచేశాయి. అయినా ఏమాత్రం అధైర్యపడకుండా కెరీర్‌లో భారీ విజయం కోసం ప్రయత్నాలు చేస్తున్నది. తమిళ అగ్ర హీరో దళపతి విజయ్ చిత్రంలో ఈ భామ కథానాయికగా నటిస్తున్న విషయం తెలిసిందే.. ఈ సినిమా తన కెరీర్‌ను మలుపుతిప్పుతుందనే ఆశాభావంతో ఉంది పూజాహేగ్డే.గతంలో భారీ పారితోషికాన్ని డిమాండ్ చేసే ఆమె ప్రస్తుతం పట్టువిడుపులు ప్రదర్శిస్తున్నదట. దళపతి విజయ్ సినిమాకు తక్కువ పారితోషికం తీసుకుందని తెలిపింది. ప్రస్తుతం పూజాహెగ్డేకు తమిళం, హిందీల్లో అవకాశాలు బాగానే వస్తున్నా.. తెలుగులో మాత్రం ఇప్పటివరకు కొత్త సినిమా సైన్ చేయలేదు. తమిళంలో సూర్య 44 చిత్రంలో కూడా ఈ భామనే కథానాయికగా ఖరారైంది. ఈ రెండు చిత్రాలు తనకు పూర్వ వైభవాన్ని తీసుకొస్తాయని, తెలుగులో కూడా త్వరలో మంచి అవకాశాలు వరిస్తాయని నమ్మకంతో ఉంది పూజాహెగ్డే.

## పుష్ప-2 ది రూల్ ప్రీ రిలీజ్ బిజినెస్ డీటైల్స్ తెలిస్తే ఆశ్చర్యపోవాల్సిందే!

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, అక్టోబర్ 11: అల్లు అర్జున్-సుకుమార్ కలయికలో తెరకెక్కిన చిత్రం పుష్ప ది రైజ్ తెలుగుతో పాటు పాన్ ఇండియా స్థాయిలో ఎంతటి ఘన విజయం సాధించిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. తగ్గేదేలే అంటూ ఈ సినిమాలో పుష్పరాజ్ నటనకు అందరూ ఫిదా అయ్యారు. ఈ చిత్రంలో తన నటనకు ఉత్తమ నటుడిగా అల్లు అర్జున్ జాతీయ పురస్కారం కూడా అందుకున్న సంగతి తెలిసిందే. ఇప్పుడు ఈ చిత్రానికి సీక్వెల్‌గా అదే క్రేజీ కాంబినేషన్‌లో, అత్యంత భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న చిత్రం పుష్ప-2 ది రూల్. మైత్రీ మూవీ మేకర్స్ తో కలిసి సుకుమార్ రైటింగ్స్ సంస్థ నిర్మిస్తున్న ఈ చిత్రం డిసెంబరు 6న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ప్రస్తుతం ఒకవైపు షూటింగ్.. మరో వైపు పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలతో పుష్ప-2 టీమ్ బిజీగా వుంది. ఇక అసలు విషయానికొస్తే... ప్రస్తుతం పుష్ప-2 చిత్రం ప్రీ రిలీజ్ బిజినెస్ ట్రేడ్ వర్గాల్లో హాట్‌టాపిక్‌గా మారింది.





ప్రొడక్షన్‌లో ఉన్నప్పుడే ఒక సినిమా ఆల్ లాంగ్వేజ్‌స్ థియేట్రికల్ హక్కులు, ఓవర్సీస్, డిజిటల్, శాటిలైట్, మ్యూజిక్ ఇలా అన్ని రైట్స్ హాట్‌కేక్‌లా, క్రేజీ, ఫ్యాన్సీ అమౌంట్‌కు అమ్ముడుపోయిన చిత్రం పుష్ప-2నే అని ట్రేడ్ వర్గాల్లో చర్చ జరుగుతుంది. ప్రపంచవ్యాప్తంగా ఈ చిత్రానికి ఉన్న క్రేజే అందుకు కారణం. దాదాపు పుష్ప-2 ది రూల్ రూ.1000 కోట్ల ప్రీ రిలీజ్ బిజినెస్ చేసిందని సమాచారం. తెలిసిన సమాచారం ప్రకారం ఈ చిత్రం ఓటీటీ రైట్స్ రూ.280 కోట్లు, హిందీ థియేట్రికల్ రైట్స్ రూ.200 కోట్లు (అడ్వాన్స్), మ్యూజిక్ రైట్స్ రూ.65 కోట్లు ఓవర్సీస్ రైట్స్ రూ.100 కోట్లు, శాటిలైట్ రైట్స్ రూ.75 కోట్లు రూపాయలకు హెవీ కాంపీటీషన్ మధ్య చేజిక్కించుకున్నారట. అయితే తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర భాషల థియేట్రికల్ రైట్స్‌తో కలుపుకుని దాదాపుగా మొత్తం పుష్ప-2 బిజినెస్ వెయ్యికోట్లకు చేరుకుందట. అంతేకాదు ఈ సినిమా కేవలం హిందీలోనే దాదాపుగా రూ.400 కోట్లు పైగా కలెక్ట్ చేసే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ఓ తెలుగు సినిమా ఈ స్థాయిలో ప్రీరిలీజ్ బిజినెస్ చేయడం కూడా ఓ రికార్డే అని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి.

PUBLISHED AND PRINTED BUY K.RAKESH. ON BEHALF OF RRR MEDIA ..Editor : **RR RATHNA**, Address.Patel Nagar Chowrastha, Amberpet, Hyderabad,Telangana - 500013.
**RNI NO. T/TG/2024/ 1093** ..Mobile No : 7013794396, 9949152838 ,Website : www.eyyaltynews.comEMAIL ..ramannews9@gmail.com.